మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :72 ఎడిటర్: గౌడిశాల సోమయ్య శుక్రవారం 09-08-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050


## పేదలకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..

## ఒక్కో లబ్ధిదారుడి రూ.5 లక్షలు

నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్లు కూడా ఉన్నాయి. తెలంగాణలో ఇండ్లు లేని పేదల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. అయితే ఖాళీ జాగా ఉండి ఇళ్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు మాత్రమే ఈ సాయం అందించనున్నారు. జాగా లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు చెప్పారు. అర్హులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మరో రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు అందిస్తామని తెలిపారు. గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో దగా చేశారని.. తమ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కాగా, మొత్తం నాగులు




విడతల్లో రూ. 5 లక్షల సాయం ఇవ్వనున్నారు.
ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇలా ఇస్తారు
బేస్‌మెంట్ స్థాయిలో రూ.లక్ష అందిస్తారు.
పైకప్పు నిర్మాణం జరిగే సమయంలో మరో రూ.లక్ష అందిచనున్నారు.

2లో

## కేసీఆర్ ప్రభుత్వ డిజైన్ లోపం వల్లే సుంకిశాల కూలింది



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి భట్టివిక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు. సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్‌ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని...దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూలైలో సుంకిశాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నేషనల్ హైవేలను త్వరగా పూర్తి చేయాలి



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: నేషనల్ హైవేలను త్వరగా పూర్తి చేయాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్కేం ద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు పార్లమెంటులో పలు కీలక విషయాలపై ఈటల మాట్లాడారు. తెలంగాణలో 1947 నుంచి 2004 లోపు ఎన్ని కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మాణం అయ్యాయో.. గత పదేళ్లలో అంతకంటే ఎక్కువ కిలోమీటర్ల హైవేలు నిర్మాణం అయ్యాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, హైదరాబాద్ నుంచి ఛత్తీస్‌గఢ్, హైదరాబాద్ నుంచి నాగపూర్ జాతీయ రహదారులు నిర్మాణం అయ్యాయని తెలిపారు. కానీ హైదరాబాద్ సిటీ లోపల ట్రాఫిక్ పెరిగిపోవడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని అన్నారు. అందుకోసం అండర్ పాస్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## గత సర్కారు నిర్వాకంతోనే..

## పంచాయతీలకు ఇక్కట్లు



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గత ప్రభుత్వ నిర్వాకంవల్లే గ్రామ పంచాయతీలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే హక్కు వారికి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్కధ్వజమెత్తారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో కనీసం పాల్గొనకుండా రాజకీయాలు చేయడం హరీశ్‌రావుకు తగదన్నారు. 'పదే పదే అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరు. మీ ప్రభుత్వ హయాంలోనే సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మర్చిపోయారా?' అని నిలదీశారు.ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావుచేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి సీతక్క ఓ ప్రకటనలో ఖండించారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.10,170 కోట్లు కేటాయించి రూ.5,988కోట్లే విడుదల చేసిందన్నారు. పంచాయతీలకు 44శాతం నిధులివ్వకుండా గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. నేషనల్ రూర్బన్ (రూరల్ అర్బన్) మిషన్‌కు 2019 నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయేనాటికి రూ.1,200 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. స్వచ్ఛ భారత్‌మిషన్‌కింద చేయించిన పనులకు సంబంధించి ఆరేళ్లుగా రూ.940 కోట్లు, రూరల్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.600కోట్ల బిల్లులు చెల్లించలేదన్నారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018 నూతన పంచాయతీ చట్టం ద్వారా అడ్వర్‌టైజింగ్, మైనింగ్ వంటి పన్నులను పంచాయతీలకు రాకుండా చేసిందని, పంచాయతీలను ఆదుకోకపోగా ఆర్థికంగా మరింత దెబ్బతీశారని ఆమె ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించలేదన్నారు. కేసీఆర్ జన్మదినం కోసం ఫిబ్రవరిలో మొక్కలు నాటించారని విమర్శించారు. కాగా మూడు రోజుల్లోనే 25 లక్షల మొక్కలు నాటించామని, 29 వేల కిలోమీటర్ల రహదారులు, 18 వేల కిలోమీటర్లకుపైగా డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచామని, ఇది బీఆర్‌ఎస్ నేతలకు కనబడటంలేదని సీతక్క పేర్కొన్నారు.

## బస్సు ఆపలేదని డ్రైవర్‌పై పాము విసిరిన వృద్ధురాలు..




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: మహానగరం హైదరాబాద్‌లోని నల్లకుంట విద్యానగర్‌లో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. చెయ్యెత్తినా ఆర్టీసీ బస్సును

2లో

## కామ్‌కాస్ట్ కంపెనీతో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో రాష్ట్ర ప్రభుత్వ పర్యటన కొనసాగుతోంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు పెట్టుబడుల కోసం ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా యుఎస్‌లో మెల్ పెన్నా %- జువ్వా%, రిక్ రియోబోల్లి %- జుూ%, మైక్ క్రిసాఫుల్లి- %జxూ% సంస్థలతో కీలక ఒప్పందం చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. గ్లోబల్ మీడియా

2లో

## 15న సీతారామ రెండో పంప్‌హౌస్ ప్రారంభం..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగస్టు 7 సీతారామ ఎత్తిపోతల పథకంలో రెండో పంప్‌హౌసతో పాటు రాజీవ్ కెనాల్‌ను ఈనెల 15న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. బుధవారం దీనికి సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 15న స్వాతంత్ర్య దినోత్సవాల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో ఖమ్మం జిల్లా వైరాకు చేరుకొని, అక్కడే భోజనాలు చేసుకొని, వైరాలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని ఉత్తమ్ తెలిపారు.అనంతరం సీతారామ ప్రాజెక్టుకు చెందిన రెండో పంప్‌హౌసతో పాటు రాజీవ్ కెనాల్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. కాగా, 11వ తేదీన ఉదయం 10:30 గంటలకు ములకలపల్లిలో ఉన్న రెండో పంప్‌హౌస్ మోటార్ల ట్రయల్ రన్‌ను

2లో

# పేదలకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. ఒక్కో లబ్ధిదారుడి రూ.5 లక్షలు

పైకప్పు నిర్మాణం పూర్తయిన తర్వాత మూడో విడతగా రూ.2 లక్షలు ఇస్తారు.
ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష అందించనున్నారు.

పథకానికి అర్హులు వీరే..

లబ్ధిదారుడు తప్పనిసరిగా దారిద్ర్యరేఖ (%దీూా%)కు దిగువన ఉన్న వారై ఉండాలి. రేషన్ కార్డు ఆధారంగా లబ్ధిదారుడిని ఎంపిక చేయనున్నారు.
లబ్ధిదారుడికి సొంతగా ఖాళీ స్థలం ఉండాలి. లేదా ప్రభుత్వం స్థలం ఇచ్చి ఉండాలి.
గుడిసె, గడ్డితో పైకప్పును నిర్మించిన ఇల్లు, మట్టి గోడలతో నిర్మించిన ఇల్లున్నా అర్హులే.
అద్దె ఇంట్లో ఉంటున్నా లబ్ధిదారుడు కూడా పథకానికి అర్హుడు.
వివాహమైనా.. ఉమ్మడి కుటుంబంలో ఉంటున్నా లబ్ధిదారుడిగా ఎంపిక చేస్తారు.
సింగిల్ ఉమెన్, వితంతు మహిళలూ కూడా ఎంపిక చేస్తారు.
గ్రామం లేదా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వారై ఉండాలి.

లబ్ధిదారుల ఎంపిక విధానం ఇలా..

ఇందిరమ్మ ఇంటిని కుటుంబంలోని మహిళల పేరు మీదే మంజూరు చేస్తారు.
లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో ప్రదర్శించిన తర్వాత సమీక్షించి, ఫైనల్ చేస్తారు.
గ్రామ, వార్డు సభల్లో ఆమోదం పొందిన తర్వాత లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ ఎంపిక చేస్తారు.
జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని సంప్రదించిన తర్వాత జిల్లా కలెక్టర్ అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తారు.
జిల్లాల్లో కలెక్టర్, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అయితే కమిషనర్ ఎంపిక చేసిన బృందాలు లబ్ధిదారుల అర్హతలను పరిశీలించనున్నాయి.
400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కిచెన్, బాత్రూం ప్రత్యేకంగా ఉండాలి. ఆర్‌సీసీ రూఫ్‌తో ఇంటిని నిర్మించాలి.

## 15న సీతారామ రెండో పంప్‌హౌస్ ప్రారంభం..

మంత్రి ఉత్తమ్ నిర్వహించనున్నారు. ఆ తర్వాత మూడో పంప్‌హౌస్ మోటార్ల ట్రయల్ రన్ చేపట్టనున్నారు. అనంతరం వైరాలో సీఎం బహిరంగసభా స్థలిని పరిశీలించనున్నారు. ఆ తర్వాత మిర్యాలగూడలోని అడవిదేవులపల్లి మండలం దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకాన్ని మంత్రి ఉత్తమ్ పరిశీలించనున్నారు.

# కామ్‌కాస్ట్ కంపెనీతో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు..

అండ్ టెక్నాలజీ కంపెనీ కామ్‌కాస్ట్ సీనియర్ లీడర్‌షిప్ టీమ్‌తో మంత్రి శ్రీధర్ బాబు మధ్య ఆకర్షణీయంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు.తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు పెట్టుబడులు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. విద్యా వైద్యం తమ ప్రధానం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు మంత్రి. నాలుగో రోజు పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి పలువురు ప్రముఖులతో భేటీ అయ్యి.. పెట్టుబడులకు సంబంధించి పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటారన్నారు. అమెరికా, కొరియా పర్యటనల్లో పెద్ద కంపెనీలతో ఒప్పందాలతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడమే లక్ష్యమన్నారు. ఐటీ, హెల్త్‌కేర్, లైఫ్‌సైన్సెస్, ఫైనాన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు వేలకోట్ల ఒప్పందాలు చేసుకోబోతున్నామని శ్రీధర్‌బాబు తెలిపారుప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూా×%) పరిజ్ఞానం ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలకనుందన్నారు మంత్రి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావవంతమైన వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ఈవెంట్ %ూా×% గ్లోబల్ సమ్మిట్ సెప్టెంబర్ 5-6 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసం ప్రచార కార్యక్రమాన్ని, వెబ్‌సైట్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా ఆవిష్కరించారు. హెచ్ఐసీసీ వేదికగా జరిగిన 2 రోజుల సదస్సు దేశ విదేశాల్లో విస్తృతంగా ప్రచారం పొందింది. సదస్సులో చర్చించాల్సిన ప్రధాన అంశాలను ఇప్పటికే ఎంపిక చేసి, వాటిపై అపార అనుభవం ఉన్న నిపుణులతో కీలక ప్రసంగాలు చేసేలా షెడ్యూలు నిర్ణయించారు. ఈ సందర్భంగా గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, యోట్టా, ఎన్‌విడియా వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏఐలో భాగస్వాములుగా పనిచేయనున్నాయి.

# బస్సు ఆపలేదని డ్రైవర్‌పై పాము విసిరిన వృద్ధురాలు..

ఆపకపోవడంతో ఓ వృద్ధురాలు తీవ్ర ఆగ్రహంతో బస్సు డ్రైవర్‌పై పాముని విసిరింది. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ వద్ద ఈ ఘటన జరిగింది. మద్యం మత్తులో ఉన్న సదరు వృద్ధురాలు ఆర్టీసీ బస్సు ఆపే ప్రయత్నం చేసింది. అయితే డ్రైవర్ బస్సు ఆపకుండా వెళ్లాడు. ఆగ్రహంతో తన వద్ద ఉన్న బీర్ బాటిల్‌తో బస్సుపై దాడి చేసింది. దీంతో బస్సు వెనుక భాగంలోని అద్దం ధ్వంసమైంది. అది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సు ఆపాడు. బీర్ బాటిల్‌తో కొట్టిన ఆమెను పట్టుకునేందుకు ప్రయత్నించాడు. అయితే సీన్ రివర్స్ అయ్యింది.తీవ్ర ఆగ్రహానికి పెద్దావిడ తన వద్ద ఉన్న పాముని బస్సు డ్రైవర్‌పై విసిరింది. భయభ్రాంతులకు గురైన బస్సు డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఫిర్యాదు మేరకు నల్లకుంట పోలీసులు రంగంలోకి దిగారు. స్థానికులు ఆమెను పోలీసులకు అప్పగించారు. కాగా డ్రైవర్‌పైకి పాము విసిరిన వృద్ధురాలి బ్యాగులో మరో రెండు పాములు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

# రహదారుల విస్తరణకు చర్యలు చేపట్టండి : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ఐటీకి కీలకమైన ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సాధ్యమున్న ప్రాంతాలలో రహదారుల విస్తరణకు చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, బయోడైవర్సిటీ, పారిశుద్ధ్య విభాగం అధికారులతో కలిసి జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పర్యటించారు.రహదారులు ఇరుకుగా ఉండి ట్రాఫిక్ నెమ్మదిస్తున్న ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన విస్తరించాలన్నారు. గచ్చిబౌలి రస్తా, రోలింగ్ హిల్స్?, నానక్‌రామ్‌గూడ ఓఆర్ఆర్, మూడో లెవెల్ నూతన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు, బోటానికల్ గార్డెన్ కూడలి, రాడిసన్ హోటల్, క్యూ మార్ట్? కూడలి, బయోడైవర్సిటీ కూడళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రహదారులపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని, వర్షపు నీరు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఓఆర్ఆర్‌కు అనుసంధానంగా ఉన్న గచ్చిబౌలి కూడలిని మరింతగా సుందరీకరించే లక్ష్యంతో పని చేయాలని, పరిశుభ్రత, సెంట్రల్ మీడియంలో పచ్చదనం, ఫుట్‌పాత్‌లు, డివైడర్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కూడలిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. కొత్తగూడ ఫ్లై ఓవర్ దిగే వైపు అంజయ్యనగర్ వద్ద రహదారి వైపు ఉన్న భారీ బండరాయిని తొలగించి రహదారిని విస్తరించాలన్నారు. ఇక్కడ ట్రాఫిక్ నెమ్మదిస్తున్నదని , విస్తరణతో సమస్యకు ఉపషమనం లభిస్తుందని జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి అన్నారు . బొటానికల్ గార్డెన్ వద్ద ఫ్రీ లెఫ్ట్?ను ఏర్పాటు చేయాలని, వాహనాలు సులువుగా బోటానికల్ నుంచి కొండాపూర్ వైపుకు మళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వాల్ పేయింటింగ్, స్ట్రీట్ ఫర్నీచర్ , కూడళ్ల అభివృద్ధిని మరింత విస్తరించే ప్రణాళికలను సిద్ధం చేసినట్లు త్వరలో పనులను ప్రారంభిస్తామని ఉపేందర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, డీసీ రజనీకాంత్‌రెడ్డి, పలు విభాగాల అధికారులు గణపతి, రవీందర్, డాక్టర్ నగేష్ ,డీఈలు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసీ కమీషనర్ అమ్రపాలిని కలిసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అమ్రపాలిని మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కమిషనర్ తో చర్చించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ..ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని, మట్టిరోడ్లు ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్ ను కోరామన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నియోజకవర్గానికి మంజూరైన పనులను కూడా త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు కమిషనర్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఉన్నారు.

## మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జి.హెచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నాలాల వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం గానే భావించవద్దని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటే పచ్చదనం స్వచ్ఛదనం కల సహకారం అవుతుందన్నారు. కొద్ది రోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు. కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు, కాలనీ లు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని , అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు, దోమల నివారణకు సాధ్యమవుతుందని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, జి.హెచ్.ఎం.సి అధికారులు, సైట్ ఇంజనీర్ సోమ్నాథ్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు కృష్ణ, ఎన్టీఆర్ నగర్ వాసులు, స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ-దనం పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న డాక్టర్ మనోజ్ కుమార్




దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) స్వేచ్ఛ దానం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చిన్నమదూరు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వేచ్ఛ దానం పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన డాక్టర్ మనోజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు పరిసరాల పరిశుభ్రత వల్లనే పర్యావరణానికి మేలు చేసిన వాళ్లమవుతావని ప్లాస్టిక్ భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావని చెత్తను చెత్త కుండీలోనే వేయాలని నిత్యవసర సరుకులకు ప్లాస్టిక్ బదులు సంచులను ఉపయోగించాలని పర్యావరణానికి హాని జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల పర్యావరణానికి మేలు చేసిన వాళ్ల మవుతామని అన్నారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని. ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్లు స్వప్న ,శోభ, హెడ్మాస్టర్ జి. కళావతి,ఆనంద్ బాబు, ప్రవీణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు.

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్. ఎం .టి హిల్స్ లో నిర్వహించిన నాలాలు, కాలువలు మరియు డ్రైన్లలో పూడికతీత కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య , అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ వాత్సవ్ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు .ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎం టి హిల్స్ లో నిర్వహించిన నాలాలు, కాలువలు మరియు డ్రైన్లలో పూడికతీత కార్యక్రమంలో పాల్గొని జరుగుతున్న పనులపై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలను దశల వారీగా అభివృద్ధి చేస్తామని అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలం దృష్ట్యా ముంపు ప్రాంతాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలో భాగంగా కూరుకుపోయిన నాలా పూడికతీత



పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాలాలు, కాలువలు మరియు అంతర్గత డ్రైన్లలో పూడికతీత పనులలో వేగం పెంచాలని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేనా, ఏఈ రాజీవ్, ఎస్ ఆర్ పీ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ లైన్ మ్యాన్ కాళీ, కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, ఆర్ పి లతా, జ్యోతి, ఎలేంద్ర, రేణుక, సుబ్బా లక్ష్మి, ఎస్ ఎఫ్ ఎ గోపాల్ కాలనీ వాసులు కె ఎస్ ఆర్ మూర్తి, రామచంద్ర రెడ్డి, ప్రసాద్, సూర్య నారాయణ రాజు, రాఘవరావు నాయకులు కుమార స్వామి, నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి-సీఐ శ్రీను నాయక్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8: గ్రామాలలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సీఐ శ్రీను నాయక్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు మానవ మనుగడకు జీవనాధారమని, ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏడుకొండలు, కానిస్టేబుల్స్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8: తుంగతుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధి పాఠశాల లో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బట్టిపల్లి మౌనిక, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహచారి, ఎయన్ఎం లు భారతి, శైలజ , ఉపాధ్యాయులు, మరియు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మన తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పిల్లలకు పాటల రూపంలో కళాకారుల బృందం వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ చాటూరి నిర్మల. మరియు టీం సభ్యులు గంటి .బిక్షపతి ,పి. రాములు , వి. శ్రవణ్ ,పి .లక్ష్మణ్, కె. నాగలక్ష్మి ,వి .ప్రియాంక, ఇందిర, ప్రియదర్శిని , ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే మందుల సామేలుకు అభినందనలు.

## ఉద్యమకారుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8: తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు అవిరాల కృషిచేసి, జీవో పొందుటకు అహర్నిశలు శ్రమించిన ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. గడచిన 30 సంవత్సరాలకు పైగా గెలిచిన ఏ ఒక్క పార్టీ ఎమ్మెల్యే కూడా చేయించని పని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించి, ఒప్పించి నేడు జూనియర్ కళాశాల జీవో సంపాదించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మోత్కూరులో డిగ్రీ కాలేజ్ తుంగతుర్తిలో డిగ్రీ కాలేజ్ తోపాటు నిరుద్యోగుల ఉపాధి కోసం పారిశ్రామిక కేంద్రం, రుద్రమ్మ చెరువును రిజర్వాయర్ గా మార్చడం జరగనున్నట్లు తెలిపారు. దీనితో తుంగతుర్తి నియోజకవర్గం ఆశించిన మేర రీతిలో అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రైతుల ప్రయోజనాల దృష్ట రైతు రుణమాఫీ జరుగుతున్నట్లు తెలిపారు. నూతన జూనియర్ కళాశాల ఏర్పాటు పట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిరంతర శ్రామికుడు ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రానున్న సంస్థ కథ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి, అత్యధిక స్థానాలు పొందుటకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



నాగారం, నమస్తే హైదరాబాద్( ఆగస్టు 8 ) మండల పరిధిలోని వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, నాగారం మండల కేంద్రంలో గురువారం అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ జరిగింది. వివరాల్లోకి వెళితే అమ్మలగన్న అమ్మ, ముక్కోటి దేవతల తల్లి ఊర ముత్యాలమ్మని ప్రతి గ్రామంలో ఆదినుండి నడి ఊరిలోగుడికట్టి గ్రామ ప్రజలను కాపాడాలని సకల దుష్టశక్తుల నుండి, సకలరోగాల నుండి మమ్ములను సల్లంగా కాపాడాలని ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో తల్లికి దైవదూప నైవేద్యాలతో, వేయిగండ్ల బోనాలతో, గ్రామపుర వీధులగుండా ప్రతిఇంటి ఆడపడుచులు బోనాలను ఎత్తుకొని సాంప్రదాయ పద్ధతిలో ముత్యాలమ్మ తల్లి పాటలతో డప్పుల వాయిద్యాలతో శివసత్తుల ఆటలతో తల్లి గుడికాడికి వెళ్లి కొబ్బరికాయల మొక్కులు, బోనాల నైవేద్యం సమర్పించి తిరిగి ఇళ్లకు చేరుకోవడం జరుగుతుంది. ఇది సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరిగే బోనాల పండుగ.

# ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలు పనులు పూర్తయిన వాటిని గుర్తించి ఎం బి లో నమోదు చేయించాలని అన్నారు. పూర్తయిన పనులను ఆప్ కమిటీ మరియు ప్రధానోపాధ్యాయులచే పనులు పూర్తయినట్లు సర్టిఫై చేయించాలని సూచించారు. ఏమైనా పాఠశాలలో పనులు మిగిలి ఉంటే వాటికి త్వరగా అంచనాలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని అన్నారు. మంజూరైన పనులను త్వరగా ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆప్ లో మంజూరైన ఎలక్ట్రిసిటీ, మైనర్ రీ పేర్లు, త్రాగునీరు, టాయిలెట్లు మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారులను కోరారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో కూడా ఉన్నతీకరణ లో భాగంగా చేస్తున్న పెయింటింగ్స్, టాయిలెట్స్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డిఏ పిడి నాగ పద్మజ,డీఈవో అబ్దుల్ హై, సి పి ఓ సత్యనారాయణ రెడ్డి మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు అందరూ ఐదు చెట్లు నాటాలి - మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ

ఘట్కేసర్ ఆగస్టు 8 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని 4వ రోజు చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ ప్రశాంత్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ సాబేర్ అలీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ ప్రైమరీ ప్రైమరీ స్కూల్లో మరియు హరిజనవాడలో ని ప్రైమరీ స్కూల్లో విద్యార్థులతో గౌరవ కమిషనర్ శ్రీ సాబేర్ ఆలీ మాట్లాడుతూ కుక్కల బెడద గురించి వివరిస్తూ , వాటి నుండి ఏ విధంగా జాగ్రత్త పడాలో విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు సందర్భంగా ఐదు చెట్లు నాటాలని అవి పెద్దవైన తర్వాత వాటి వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం వలన డెంగ్యూ , మలేరియా వ్యాధులకు గురికాకుండా ఉంటారని సూచించారు. అనంతరం ఈడబ్ల్యూఎస్ సర్కిల్లో ప్రజలతో మాట్లాడుతూ కుక్కలకు ఇంటి దగ్గర్లో ఆహారం పెట్టవద్దని , ఆహారం పెట్టాలనుకుంటే దూరంగా ఎవరు లేని ప్రాంతంలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు 1వ వార్డు కౌన్సిలర్ శ్రీ వెంకట రెడ్డి,10 వ వార్డు కౌన్సిలర్ శశికళ దేవేందర్,17 వ వార్డు కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు, మేనేజర్ ,వార్డు ఆఫీసర్లు గారు, ఎస్ హెచ్ జి నెంబర్ , వార్డు ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్, మత్తు పదార్థాలపై మహిళలకు అవగాహన ఇస్తున్న మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట మడికొండలోని ఐటీ కంపెనీల యందు పనిచేస్తున్నటువంటి ఉద్యోగులను ఉద్దేశించి మన మడికొండ సీఐ ప్రతాప్ సైబర్ ఆవేర్నెస్ ప్రోగ్రాం, మత్తు పదార్థాలపై అవగాహన పై మాట్లాడుతూ ఇవాళ రేపు సమాజంలో సైబర్ అవేర్నెస్ మత్తు పదార్థాలు మహిళలపై జరుగుతున్న దాడులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని100 ,డెల్ కాల యొక్క ప్రాముఖ్యత, మహిళా ఉద్యోగస్తులు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, ఉద్యోగుల రాకపోకల యందు జాగ్రత్తలు తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు వారు సూచించిన జాగ్రత్తలను తీసుకుంటే సమాజంలో జరిగే చాలా ప్రమాదాలను మనం ఎదుర్కోవచ్చని ముఖ్యంగా మహిళల క్షేమం కోసం కచ్చితంగా పాటించాలని ఆయన తెలిపారు

## ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధికాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని శంశిగుడాలో తొమ్మిది లక్షల తొంభై వేల రూపాయల నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డీసీ ఎచ్.కృష్ణయ్య కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, వెంకట్ నాయక్, సంతోష్ బిరాదర్, ఉమేష్, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## పస్తాలలో సరైన రోడ్లు లేక విద్యార్థుల అవస్థలు




నాగారం, నమస్తే హైదరాబాద్( ఆగస్టు 8 ) మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సీసీ రోడ్లు లేక పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బజారులు మరీ అధ్వాన్నంగా తయారయ్యాయి.ఏ ప్రభుత్వం మారిన ఇక్కడి బజారులు మాత్రం బాగుపడడం లేదు. అధికారులు స్పందించి ఇకనైనా ఈ చిన్న పిల్లల కష్టాలకు పరిష్కారం చూపాలని విద్యార్థులు, తల్లితండ్రులు కోరుతున్నారు.

## ఎదులాబాదులో కన్నుల పండగగా శ్రీ గోదాదేవి కల్యాణం





ఘట్కేసర్ ఆగస్టు 8 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో గరుడాద్రి క్షేత్రంలో శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవాలు వంశ పారంపర్య ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు,శేషాచార్యులు ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహిస్తున్నారు.గోదా సమేత మన్నార్ రంగనాయకస్వామి వారి కళ్యాణం సందర్బంగా యాదాద్రి స్వర్ణగిరి దేవాలయం నుండి మానేపల్లి రామారావు దంపతులు వారి యొక్క పుత్రులు మురళి కృష్ణ, గోపి కృష్ణ చేతుల మీదుగా శ్రీ గోదా రంగనాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, మాజీ మంత్రి మల్లారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏసీపీ చక్రపాణి, ఎస్ హెచ్ ఓ సి ఐ సైదులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ సహకార బ్యాంకు డైరెక్టర్ సిహెచ్ ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంకం రవి , బట్టి లక్ష్మణ్, వేలాదిగా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి): గురువారం రోజు మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి,పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పుణ్య దంపతుల పెళ్లిరోజు ను పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షులు గిరగాని కుమార్ ఆధ్వర్యంలో పెళ్లిరోజు వేడుకలను పాలకుర్తి మండల కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి. స్వీట్లు పంచి ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి భార్గవ్, సీనియర్ నాయకులు రాఘవరావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ ,సీనియర్ నాయకులు జలగం కుమార్, ఆదినారాయణ గణేష్ ,మహిళా అధ్యక్షురాలు మనమ్మ, వీరితోపాటు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులువివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిడి పుష్ప భౌతికకాయానికి నివాళు లర్పించిన కాంటెస్ట్ కార్పొరేటర్



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజిపేట్ మండలం 47వ డివిజన్ బాపూజీనగర్ కు చెందిన ముప్పిడి పుష్ప కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించారని తెలుసుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళువర్పించి ఆమె కుటుంబాన్ని పరామర్శించి న 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి నాగరాజ్ వంశీ, సురేష్, ప్రవీణ్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ఎస్ఐ ఎమ్ .ఐలయ్య



నాగారం,నమస్తే హైదరాబాద్:( ఆగస్టు 8)నాగారం పోలీస్ స్టేషన్లో గురువారం సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు డీఎస్పీ రవి సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఎమ్ ఐలయ్య మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మానవ మనుగడ కొరకు మొక్కలు ఎంతో అవసరమని, మొక్కలు లేకుండా భూమిపై మానవ మనుగడ కష్టమని భూమిపైన ఉన్న అన్ని జీవరాసులకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని వంట చెరుకుగా,ఔషధాలుగా పారిశ్రామిక రంగంలో అనేక రకాలుగా మానవ మనుగడకు మొక్కలు ముడిపడి ఉన్నాయని విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరాములు,రైటర్ శేఖర్, కానిస్టేబుల్ లు రవీందర్, నారాయణరెడ్డి,వీరు నాయక్ పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..